

వేదాంగాలు

వ్యాకరణం

లక్షణ చంద్రిక





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120034841

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద



"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

లక్షణచంద్రిక.

ఇది

గుడివాఁడతాలూకా గుడ్లవల్లేరు గ్రామవాస్తవ్యుఁడును,

జ్ఞానవతీ ప్రముఖ గ్రంథకర్తయు

నగు

చిల్లరిగె యోగానందకవిచే

రచింపఁబడి ప్రకటింపఁబడెను.

అంగలూరు గ్రామనివాసి

తిపిర్నేని రం॥ రామయ్యగారి

ధనసహాయమున

బెజవాడ, వాణీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1914.

వెల 0—4—0

లక్షణచంద్రిక.

ఆ॥ వె॥ ఆంధ్రదేశమందు - నావిర్భవించి, మీ
రాంధ్రజాతికీర్తి - నందియుండి
యాంధ్రభాష తెలియ - దన్న చోనవ్వరే !
గనుకఁ దెలుఁగు నేర్వఁ - గడఁగుఁడయ్య! ॥

ఏకారణముననో బాల్యమునుండియు నాంధ్రభాష నభ్యసింపని మనవారనేకులున్నారు. కొందఱు సామాన్యజ్ఞానమొందినవారయ్యు నభివృద్ధిచేసికొనకుండిరి. మాతృభాషాభిమానులకది లక్షణమేనా! మఱికొందఱు వయస్సుమించినదనియు నీయీడున నొకరియొద్ద చదువుటకు సిగ్గగుచున్నదనియు నిరాశనొందుచున్నారు. విద్యార్థులకట్టిదురభిమానము పురోభివృద్ధికి భంగముకలిగించును. ఇందులకు నాయనుభవసిద్ధమైన విషయమొండుచెప్పెదవినుండు. సంపూర్ణలోకజ్ఞానమును, సాధారణ భాషాజ్ఞానమునుగలవారు ముందుగా ఛందశ్శాస్త్రము నలవడుట భాషాభివృద్ధికిమూలము. ఎట్లందురేని; "కరికరము, కవికలము నెప్పుడు నూరకుండ" వన్నట్లు లక్షణమెఱిఁగినవారే వైరా కొన్ని పద్దెములల్లుచునేయుందురు. అప్పుడనేకసందేహములుగల్గును. తన్నివారణార్థము మేధావులైనవారు స్వ

యముగాను, గానిచో గుఱుముఖతగాను దదవసరగ్రంథావలోకనంబునను బొరఁగొందురు. అప్పటికిఁగదా "దేశభాషలందుఁ - దెనుఁగులెస్స" యనుసామెత వారికి విశదమవుట! తేనెను దేనెటీఁగమాడ్కి శబ్దజాలంబు నట్టివారు గ్రహింపకమానరు. ఇంతకన్న నట్టివారిని బాగుపఱుచు నుపాయంబు వేఱొండు లేదు.

అట్టివారికి ముందుగా "సులక్షణసార"మను గ్రంథము నుపహారణ్యమువలెఁదోఁచును. కావున నేను విద్యార్థులకుఁజెప్పచుండుచో నొప్పున క్లృప్తపఱిచి యిందు వ్రాయఁబూనితి. మఱియు ముఖ్యముగా వాడఁబడు సంస్కృతసంధులంగూడఁ గొన్నింటి నగపఱుచువాఁడ. హైస్కూళ్లవిద్యార్థులకును నిది బహుసహాయకారి యగును. మందబుద్ధు లింతమాత్రముననే పాండిత్యవిశేషమార్జింపఁజాలకపోయినను వృత్తలక్షణాలోపముల నెఱుంగుటయుఁ బద్యములను సులువుగ జ్ఞప్తియందుంచుకొనుటయు మున్నగు స్వల్పలాభంబులనైనఁ బొందకపోరు.

౧ గురులఘ్వక్షరప్రకరణము.

"గురువు" అనఁగా గొప్పదియని యొకయర్థము. ఈ శాస్త్రమందాకారణముంబట్టియేగాక యుచ్చారణావధింబట్టి కూడఁ దీసికోఁబడెను. లఘువర్ణోచ్చారణకాలమునకు రెట్టింపుకాలము గురూచ్చారణకుఁబట్టు; గాన రెండులఘువు లొక గురువగునని యెంచునది. (1) దీర్ఘాచ్చులు (ఆ, ఈ, ఊ, ౠ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ) ను, దీర్ఘాచ్చులుగల హల్లులును (2) పరమందుఁ బూర్ణానుస్వారవిసర్గములుగల వర్ణంబులును (3) ఏకపదములోని సంయుక్తాక్షరమునకుఁ (అనఁగా రెండుహల్లు

లు గలసిన వర్ణమునకు) బూర్వమందున్న యక్షరాలును గు
రువులౌను.

II "లఘువు" అనఁగాఁ జుల్కఁగాఁ బల్కఁబడునది.
(1) హ్రస్వాచ్చులును (అ, ఇ, ఉ, ఋ, ఌ, ఎ, ఒ) (2) హ్ర
స్వములతోఁ గూడిన హల్లులును లఘువులనంబడును.

సరా:— గురువునకు 'గ' యనియు, లఘువునకు 'ల' యనియు గుర్తులు.

౨ గణప్రకరణము.

"గణము" అన నీశాస్త్రమందు సాధారణముగా మూడక్షరములు.

(1) భగణము:—ఆదిగురువుగలది. అనఁగా మొదటియక్షరము గురువుగాను, మిగిలినరెండును లఘువులుగాను నుండునది. ఉదా:—రాముఁడు, విష్ణువు, శంభుఁడు మొ॥

(2) జగణము:-మధ్యగురువు. ఉదా:-కరాసి, మరుత్తు, విరించి

(3) సగణము:-అంత్యగురువు. ఉదా:-అవురా, ఇలపై, వనముల్

(4) యగణము:-ఆదిలఘువు. ఉదా:-కరమ్మున్, శరాగ్ని, విపంచే

(5) రగణము:-మధ్యలఘువు. ఉదా:-భీముఁడా, భాంకృతుల్, శారదా.

(6) తగణము:-అంత్యలఘువు. ఉదా:-ఏమాయె, నామీఁద, నీభూమి.

(7) మగణము:-మూడునుగురువులు. ఉదా:-రారోరీ, నాగేశా, వేగంబే

(8) నగణము:- మూడునులఘువులు. ఉదా:-వఱద, మునుపు,
వినవె

(9) వగణము:-లఘువుపైగురువు. ఉదా:-బలే, నజీస్, చుమీా

(10) హగణము:-గురువుపైలఘువు.ఉదా:-మాట,గీటు, పుచ్చె

పరా:—తుదిగణాలు రెండును రెండేసి యక్షరాలుగలవి. వీనికివరుసఁగ "లగము, గలము" అనియుఁబేళ్లు. నగణముపైని గురువువచ్చిన "నగము" అనియు, లఘువు వచ్చినచో "నల" మనియు నిట్లే యాయాగణములకుఁ బేరులువచ్చును.

కం॥ నల, నగ, సల, భ, ర, తలునా
నెలమినిసీయాఱుగణము - లింద్రగణమ్ముల్
గల, నగణము లీరెండును
జలజాప్తగణంబులండ్రు - సరసిజనాభా॥

పరా:—1 నలము, (నగణముమీఁదలఘువు) 2 నగము, (నగణముపైనిగురువు) 3 సలము, (సగణముమీఁదలఘువు) 4 భ, (భగణము) 5 ర, (రగణము) 6 త, (తగణము); ఇవి యింద్రగణములనంబడు. 1 గలము,(గురువుపైనిలఘువు = హగణము) 2 నగణము; ఇవి సూర్యగణాలు.

3 యతిప్రకరణము.

'యతి' అనఁగాఁ బద్యపాదప్రారంభాక్షరమునకు నియమప్రకారమువచ్చునట్టి యక్షరము. అక్షరము లచ్చులనియు ("అ,ఆ" మొదలు "ఔ" వఱకు) హల్లులనియు ('క,ఖ' మొదలుకొని యన్నియు) రెండువిధాలుగదా. అచ్చులు ప్రాణులనియు (పలుకఁబడునవి) హల్లులు ప్రాణములేనివనియు (పలుకఁబడనివి) నెల్లరు నెఱింగినవిషయంబే. ఇందువలన నచ్చు

(స్వరము) లేనిదే హల్లువచింపఁబడదని తేటపడినది. ఉదా:- 'క' అనువర్ణము కకార (క్) అకార (✓ = అ) ములు కలసి పలుకఁబడినది. ఆకకారమే మఱొకహల్లుక్రిందికిఁ జేరునపుడు 'కావత్తు (్క)' అను మాఱురూప మొందును. "త్క" అను దానికి వర్ణక్రమంబు నడుగుచున్నపుడు తకార, కకార, అకారములు (త్ + ్క + ✓) 'త్క' అని చెప్పుదుముగదా. అప్పుడు 'అ' యను నచ్చునకు బదులుగానే తలకట్టు (✓) వచ్చినదని తెలియకపోదు. ఇట్లే అచ్చులకును, హల్లులకును మాఱురూపము లెఱుఁగునది.

అచ్చులు.

అ,ఆ,ఐ,ఔ. (2) ఇ,ఈ,ఋ,ౠ,ఎ,ఏ. (3) ఉ,ఊ,ఒ,ఓ.

హల్లులు.

క,ఖ,గ,ఘ,క్ష. (2) చ,ౘ,ఛ,జ,ౙ,ఝ,శ,ష,స,క్ష. (3) ట,ఠ,డ,ఢ. (4) ణ,న. (5) త,థ,ద,ధ. (6) ప,ఫ,బ,భ,వ. (7) మ. (8) య,హ,అ,ఆ,ఐ,ఔ. (9) ర,ఱ. (10) ల,ళ.

వ రా: — పైనిజూపఁబడిన అచ్చులు మూఁడురకములును, హల్లులు పదిరకములును బరస్పరసంబంధముగలవి. అనఁగా నాయారకములలోని ప్రత్యక్షరము నొకదానికొకటి మాఱవచ్చును. అట్లుమాఱుచోట్లకు (నియమితస్థలములకు) యతిస్థానములనిపేళ్లు. "క్ష" అనువర్ణములో (క్ + ష్) రెండు హల్లులున్నవి గనుకనే కవర్గములోను, చవర్గములోను 'క్ష' చేరినది. ఇట్లే సంయుక్తాక్షర (హల్లులురెండు, మూఁడుగల) హల్లులను విడఁదీసి తత్తద్వర్ణముల రకములలో నేదేనొకహల్లును యతిమైత్రికిం బ్రయోగించుకొనునది. ఆఱవరకము

లోని హల్లులకు మూఁడవరకమచ్చులందేదేని (ఉ,ఊ,ఒ,ఓ) యొకటి ప్రయోగమైనపుడు మకారమునుగూడఁ దీసికొనందగు. ఎట్లందురా; ఉదా:—ము = పో, బు = మో. ఇంతవఱకు నిరాక్షేపణయతులు. భారతేతరగ్రంథములలో ననేకరీతులుగ యతులుగన్పట్టి వివాదహేతువులగుచున్నవి. క్వచిత్తుగ వచ్చు భారతసమ్మతయతులం గొన్నిటి నిం దుదహరింపలేదు. తెలుఁగుసంధులు వచ్చినచోట్ల నాయాస్థలములందునిల్చెడి యచ్చులే యతులకుఁజెల్లునుగాని సంధిహల్లుచెల్లదు. ఉదా:—

చం॥ రుండఁగనాకునేమి భయ♦ముగ్రరిపుప్రచయాటవీదవా॥

పైపద్యపాదము నాల్గవది. మూఁడవ పాదాంతమున 'మీ' యనువర్ణమున్నది; గనుక దానిని గల్పిచదివిన "మీరుండఁగ... (మీరు+ఉండ...)" అని యవునుగదా. కనుక నే 'ఉండ...♦ఉగ్ర' అని యతియైనది. ఇట్లే శేషంబు లూహ్యంబులు. సంస్కృతసంధులందుఁగూడ నిట్లొప్పెడు. తెనుఁగునందు సంశయనిశ్చయాదుల ప్రత్యయంబులగు (అ,ఆ,ఇ,ఈ,ఎ,ఏ,ఒ,ఓ) అచ్చులను బ్రత్యేకముగఁగాని యాయాహల్లులతోఁ గలిపిగాని యతులకుపయోగింపనగు. ఉదా:—కం॥ దేనాయదియిమ్మదేవ ♦ దేవసమానా॥ ఈపాదారంభమందలి 'దే' యను వర్ణమునకుఁ బూర్వము 'అ' యను నచ్చున్నదనుకొనుఁడు అప్పుడు "అదే" యని నిశ్చయార్థకమయినది; కనుక 'దే'యనువర్ణముగాఁదీసికొని 'దేవసమానా' యను పదములోని యాద్యక్షరమును యతికి నుపయోగింపఁబడెను. అచ్చుమాత్రమే తీసికొన్నచో "దేనాయదియిమ్మకరుణ ♦ నింద్రసమానా" అనియుండును.

౮ ప్రాసప్రకరణము.

పద్యపాదమందలి రెండవయక్షరమునకుఁ 'బ్రాస'మని పేరు. 'ఆటవెలఁది, తేటగీతి, సీస' మను పద్యత్రయమునకుఁ బ్రాసనియమము లేదుగాని తక్కినపద్యములకుఁ గలదు. ప్రథమపాదప్రాసాక్షరమునకుఁ బూర్వము పూర్ణానుస్వారవిసర్గము లున్నను, నది ద్విత్వసంయుక్తాక్షరమైనను నట్లే పాదములన్నింట నుండవలయు. అచ్చులు మాఱవచ్చునుగాని హల్లులుమాత్రము మాఱరాదు. పూర్వమందు గుర్వక్షరమున్నచో గుర్వక్షరమును, లఘ్వక్షరమున్నచో లఘ్వక్షరమును సర్వపాదంబులకు నుండవలయు.

ఆటవెలఁదికిఁ, దేటగీతికి, సీసమునకుఁ బ్రాసనియతినాల్గుపాదాలకు లేదుగాని ప్రతిపాద ప్రాసాక్షరమును యతిగాఁ దీసికొని ప్రాసయతియని వాడుకొందురు. అప్పుడు పైనిజెప్పిన ప్రాసనియమములు తత్ప్రాస యతికిం జూచుకొనవలయు యతులుపయోగించుకొన్నచోఁ బ్రాస యతులనువీడవలయు. ప్రాసయతినిదీసికొన్న, యతిని వదలవలయు.

౯ వృత్తప్రకరణము.

ఎక్కువవాడుకలోనున్నవియు, నన్యోన్యసంబంధము గలవియునగు వృత్తములను సాధ్యమైనంతవఱకు సక్రమంబుగఁ జూపువాఁడ. వృత్తగణక్రమంబు నాయాపద్యపాదంబులం దెల్పువాఁడ. ఒక్కచరణంబుతోఁదెల్పినయెడల మిగిలిన మూఁడు పాదములట్లేయని గ్రహించునది. రెండుపాదంబులంజెప్పినపక్షమున శేషపాదద్వయంబట్లేయని యూహించునది. గణములను దెలుపునపుడు దీర్ఘాక్షరముప్రాసినచో నాయక్షరసంజ్ఞగల గ

ణంబులుగాని, అక్షరములుగాని రెండని తెలిసికొనునది. (---), అనుగుర్తునకుఁ బరమందు యత్యక్షరముండును. ప్రాసయతి యైనచో నాగుర్తునకుఁబిమ్మట రెండవయక్షరముగానుండును.

ఆటవెలఁది.

ఇనగణత్రయంబు - నింద్రద్వయంబును
హంసపంచకంబు - నాటవెలఁది॥

తేటగీతి.

సూర్యుఁడొక్కండు నటుపైని - సురపతీద్వ
యంబుఁ బిమ్మటహంసద్వ-యంబుగీతి॥

ట.రా:—పఠనసౌకర్యార్థము నాలుగేసి పాదంబులు ప్రతిపద్యమునకుఁ బూరింపఁబడునని యెఱుంగునది. ఆటవెలఁది లక్షణము రెండుపాదములతో సంపూర్తి. తేటగీతిలక్షణము ప్రథమచరణమట్లే మిగిలిన మూడుపాదములును; అయిన నిచ్చట గణబోధనకై రెండుపాదంబులు వ్రాయవలసివచ్చెను. హంసపంచకంబు = సూర్యగణములయిదు. పైరెండుపద్యముల కుఁ బ్రతిపాదమునకు మూడుగణములపిమ్మట యతి.

సీసము.

ఆఱింద్రగణములు-నర్కద్వయంబును + సీసపాదమున
కుఁ - జెల్లుచుండు॥

ట.రా:—మొదట రెండుగణములకుఁ బిదపయతి. మరల నైదవగణముయొక్క ప్రథమాక్షరమునకు నేడవగణము లోని ప్రథమవర్ణముయతి. ఇదంతయునొక్కపాదము. తక్కిన మూడుపాదములిట్లేపూర్తిచేసి తుదకుఁ దేటగీతినైనను ఆటవెలఁదినైనను నాల్గుచరణములు (ఎత్తుగీతయని దీనికిఁబేరు)

ద్రావాయవలయు. అంతట సీసపద్యము సంపూర్ణమగును.

కందము.

కందము త్రి,శరగణంబుల
నందును: గా,భ,జ,స,నలము•లటవడిమూటన్
జెందును: నల,జలనాటిట
నొందును: తుదగురువు: జగణ• ముండదు బేసిన్॥

మ రా:—ఇదియు రెండుపాదాలకే సంపూర్తి. ప్రథమ చరణము పన్నెండులఘువులు (వీనినే యిచ్చట మాత్రలని నా డెదరు) ను, ద్వితీయచరణము ఇరువదిలఘువులును గలది. అనఁగా 1వ చరణమునకు (త్రి) 3 గణములును, 2వ చరణమునకు (శర) 5 గణాలును నుండును. ద్వితీయచరణమందలి నాల్గవగణముయొక్క మొదటియక్షరము (వడి) యతి. ప్రథమ చరణంబునకు యతి యుండదు. గా = రెండుగురువులు. బేసిన్ = 1,3,5,7 యను గణములందు. తుదన్ = 8వగణమునందు. 8వది సగణమో గగమో యుండవలయును. 6వ గణము జగణమో నలమో యుండవలయు.

ఉత్పలమాల.

వచ్చుఁ గ్రమంబుగన్ భ,ర,న•భా,ర,వ లుత్పలమాలకున్ దగన్॥

మ రా:—యతి 10వయక్షరము. భా = రెండుభగణాలు.

చంపకమాల.

న,జ,భ,జ,జా,రలన్ శుభగ•ణమ్ములు చంపకమాలకౌస్ఖా॥

మ రా:—యత్యక్షరము 11. జా = రెండుజగణములు. ఉత్పలమాలయొక్క మొదటిగురువిందు రెండు లఘువులు చేయఁబడె.

మత్తేభము.

స,భ,రల్ పై;న,మ,యల్; పదంబుతుదవన్ • సంధింపమత్తేభమౌ॥

షరా:—యతి 14. వన్ = వగణమును.

శార్దూలము

సంధిల్లున్ మ,స,జంబులున్ స,త,త,గల్ • శార్దూలవృత్తంబునన్॥

షరా:—యతి 13. మత్తేభారంభలఘుద్వయంబిందు గురువయ్యె.

సుగంధి.

ఓలినిం,గలంబులేడు • నొక్కగుర్వు గంధికిన్॥

షరా:—ఓలినిన్ = వరుసఁగ, గుర్వు = గురువు. యతి 9.

ఉత్సాహ.

హాగణనగణములను నేడు • హాత్రి పైనిగమ్ముగున్॥

షరా:—5వగణము మొదటియక్షరము యతి. ఇందన్నిన గణములుగాని, లేక కొన్ని హాగణములు తక్కినవి నగణములుగాఁగాని యుండు. గమ్ము = గురువు.

పంచచామరము.

చెలంగు; పంచచామరాళి • శ్రీజ,హా°,హా,హా°,హా,గల్॥

షరా:—యతి 10. హా° = రెండుహాగణాలు. సుగంధి ప్రథమగణంబిట జగణంబుగామాఱెను.

మానిని.

మానినికిం, భగణంబులు చెల్లుఁ గ్ర•మంబుగ నేడు; తుదం గురువున్

షరా:—యతి 13

కవిరాజవిరాజితము.

న,జ,జ,జ,జా,జ,లగంబు లఁగల్గుఁగ్ర•సం గవిరాజవిరాజితమై॥

ప రా:—యతి 14. మానినీవృత్త ప్రథమగురువిందు రెం డు లఘువులయ్యెను. కొంద ఱీరెండువృత్తములకును అనఁగా మానినికి 3,5,7 గణాల ప్రారంభాక్షరములను, ఈకవిరాజవిరాజితమునకు 8,14,20 అక్షరములను సమానయతులుగాఁ దీసికొనుట సమంజసమంద్రు.

మత్తకోకిల.

ఆరయన్,ర,స,జా,భ,రల్ గలి•యుంగఁ గోకిలయొప్పెడున్॥

ప రా:—యతి 11.

ధ్రువకోకిల

న,భ,ర,సంబులు;జా,గముల్దగు•నాద్యమా ధ్రువకోకిలన్॥

ప రా:—యతి 12. మత్తకోకిల ప్రథమాక్షరమైన గురువిందు లఘుద్వయంబాయె. దీనినే తరలయనియువాడుదురు.

మహాస్రగ్ధర.

సగణంబై తానలై పై•స,ర,ర,గలుమహా•స్రగ్ధరంబొల్చు చుండున్॥

ప రా:—యతులు 9,16. మొదటి రెండులఘువులను గురువుగా మార్చినయెడల స్రగ్ధరయగును. తానలై = రెండు తగణాలు నొక్క నగణమునై.

లయగ్రాహి

చక్క భజ,సంబులు; మ•రొక్క న,భ,జాబులు; నిఁ•కొక్క స,న,భంబులును• నెక్కుయయుగ్రాహిన్॥

ప రా:—యయు = యగణముకూడను. పైనిజూపఁబడినదంతయు నొక్క పాదము. దీని నాల్గుచరణంబులకు సమానప్రాసయుండవలయు. ప్రతిచరణంబునకుఁ బ్రాసయతులు

10,18,26 యక్షరములు. యతులుపయోగింపవు. దీనిప్రారంభాక్షరమగు గురువు రెండులఘువులైనచో లయవిభాతిలక్షణమేర్పడును.

ఇంక నప్పుడప్పుడు వాడఁబడువృత్తములను గొన్నిటిని దెల్పుచున్నాను. వానిలక్షణముం గద్యతోడరచించెద. ఉదాహరణార్థము వేఱొకవిషయముం దెల్పు తత్తద్వృత్తపాదమ్ముల నొక్కొక్కటివంతున లిఖియించెద.

1 దోదకము:-భాభగాలు. యతి 7. (విద్యకుమించిన-విత్తమ దేదీ॥

2 తోటకము:-సాసాలు. యతి 7. వినుమాహనుమా-విపులా తనయన్॥

3 భుజంగప్రయాతము:-యాయాలు. యతి 8. కృపాధామశ్రీ రామ-కేల్మోడ్తునీకున్॥

4 మాలిని:-నామయాలు. యతి 9. సరసిజదళనేత్రా- చారు సౌవర్ణగాత్రా॥

5 విద్యున్మాల:-మాగాలు. యతి5. ఏమీనీవా-యేమంటోయీ॥

6 స్రగ్విణి:-రారాలు. యతి 7. రాముఁడాగీముఁడా - రాట్కుమారాధమా॥

7 లలితపదము:-నజాయలు. యతి 8. అనువగుమాటల- నాడి నమేలా॥

8 పణవము:-మనయగలు. యతి6. ధీరాగ్రేసర-దితిజామిత్రా॥

9 ప్రగుణ:-సగగలు. యతిలేదు, ప్రాసమాత్రముండు. అనఘా దేవా॥

10 కుమారలలిత:- జసగలు. పైవృత్తమువలెనే. దురంబువిడ వేరా॥

వ రా:—మఱియు ననేకవృత్తభేదంబులుగలవు. వలయువానిని గ్రంథంబులంజూచి మూఁడేసి యక్షరాలచొప్పున గణాలెన్నుకొని గ్రహియింపవచ్చును. ఏవేని కొన్ని పద్దెములను నిరంకుశంబుగ నల్లనేర్చిన, నూత్నవృత్తములలవాటు పడుట బహుసులభము.

సంస్కృతసంధులు,

రామశబ్దము; అకారాంతము.

రామ + అనుజుఁడు = రామానుజుఁడు
,, + ఆకారము = రామాకారము
,, + ఇభము = రామేభము
,, + ఈశుఁడు = రామేశుఁడు
,, + ఉత్తముఁడు = రామోత్తముఁడు
,, + ఊరువు = రామోరువు
,, + ఏణము = రామైణము
,, + ఐశ్వర్యము = రామైశ్వర్యము
,, + ఓఘము = రామౌఘము
,, + ఔరసుఁడు = రామౌరసుఁడు

వ రా:—ఆకారాంతము లిట్లే. మఱియు (1) "అ, ఆ (2) ఇ, ఈ (3) ఉ, ఊ (4) ఋ, ౠ (5) ఏ, ఐ (6) ఓ, ఔ" అను

ఆఱుజంటలలో మొదటి నాల్గుజంటలయందుఁ గల యాయా హ్రస్వములకు వచ్చునట్టి సంధిరూపములే యాయాదీర్ఘముల కుఁగూడ వచ్చును; గాని దీర్ఘములుమాత్ర మధికముగా నుండును. పిమ్మటి రెండుజంటలలోని యక్షరములకు సమానరూపములే. ఈసంగతి పైనుదహరించిన రామశబ్దమునందలి సంధి స్వరూపములను బాగుగాఁ బరిశీలించినయెడల విశదమగును; గనుక ఇఁకముందు గ్రంథవిస్తరభీతిచే సాధారణముగ హ్రస్వరూపసంధులనుమాత్ర ముదహరించుచున్నాను.

హరిశబ్దము; ఇకారాంతము.

హరి + అక్షము = హర్యక్షము
,, + ఇంద్రము = హరీంద్రము
,, + ఉక్తము = హర్యుక్తము
,, + ఏణము = హర్యేణము

ష రా:—ఈకారాంతములు నిట్లే.

ప్రభుశబ్దము; ఉకారాంతము.

ప్రభు + అంతరము = ప్రభ్వంతరము
,, + ఆయువు = ప్రభ్వాయువు
,, + ఉత్తముఁడు = ప్రభూత్తముఁడు

ష రా:—ఊకారాంతములకు నిట్టులే.

పితృశబ్దము; ఋకారాంతము.

పితృ + అభిధానము = పిత్రభిధానము
,, + ఆర్జితము = పిత్రార్జితము
,, + ఋణము = పితౄణము

వాక్ఛబ్దము; కకారాంతము.

వాక్ + అమృతము = వాగమృతము
,, + ఇంద్రుఁడు = వాగింద్రుఁడు
,, + ఉన్నతి = వాగున్నతి

సూ:— ఈహలంతమున కచ్చుపరంబగునపుడు గకారము కకారమునకు మాఱుగా వచ్చెడిని.

,, + కాంత = వాక్కాంత
,, + గరిమ = వాగ్గరిమ
,, + చయము = వాక్చయము
,, + జనని = వాగ్జనని
,, + ఝరి = వాగ్ఝరి
,, + తరుణి = వాక్తరుణి
,, + ధాటి = వాగ్ధాటి
,, + నారి = వాఙ్నారి
,, + పతి = వాక్పతి
,, + భ్రమ = వాగ్భ్రమ
,, + మూలము = వాఙ్మూలము
,, + యువతి = వాగ్యువతి
,, + రమ = వాగ్రమ
,, + లలన = వాగ్లలన
,, + వనిత = వాగ్వనిత
,, + శాసనము = వాక్ఛాసనము
,, + సతి = వాక్సతి
,, + హరుఁడు = వాగ్ఘరుఁడు

షట్ఛబ్దము; టకారాంతము.

షట్ + అంగములు = షడంగములు
,, + ఐక్యము = షడైక్యము

షరా:—దీనికి నచ్చుపరంబైనపుడు టకారము డకారముగా మాఱి యచ్చులు నిల్చును.

,, + కావ్యములు = షట్కావ్యములు
,, + గుల్మములు = షడ్గుల్మములు
,, + చక్రవర్తులు = షట్చక్రవర్తులు
,, + జాతులు = షడ్జాతులు
,, + టంకారములు = షట్టంకారములు
,, + ఢక్కలు = షడ్ఢక్కలు
,, + తరుణులు = షట్తరుణులు
,, + ధామములు = షడ్ధామములు
,, + నముచులు = షణ్ణముచులు
,, + పదములు = షట్పదములు
,, + భంగులు = షడ్భంగులు
,, + మాతలు = షణ్మాతలు
,, + యమములు = షడ్యమములు
,, + రుచులు = షడ్రుచులు
,, + వస్తువులు = షడ్వస్తువులు
,, + శాస్త్రములు = షట్ఛాస్త్రములు
,, + సవనములు = షట్సవనములు
,, + హవ్యములు=షడ్ఢవ్యములు

మరుచ్ఛబ్దము; తకారాంతము.

మరుత్ + అర్చన = మరుదర్చన

,, + ఆవాసము = మరుదావాసము

సూత్రా:—వీనికి అచ్చులు పరంబులగునప్డు తకారము దకారమగును.

,, + కాంత = మరుత్కాంత

,, + గజము = మరుద్గజము

,, + చలనము = మరుచ్చలనము

,, + జననము = మరుజ్జననము

,, + తరుణి = మరుత్తరుణి

,, + దానము = మరుద్దానము

,, + నగరము = మరున్నగరము

,, + పూజ = మరుత్పూజ

,, + బాణము = మరుద్బాణము

,, + మార్గము = మరున్మార్గము

,, + యువతి = మరుద్యువతి

,, + రమణి = మరుద్రమణి

,, + లక్షణము = మరుల్లక్షణము

,, + వాసరము = మరుద్వాసరము

,, + శక్తి = మరుచ్ఛక్తి

,, + సముద్రము = మరుత్సముద్రము

,, + హృదయము = మరుద్ధృదయము

మనశ్శబ్దము; సకారాంతము.

మన + అంతరము = మనోంతరము

,, + ఇష్టము = మనఇష్టము
,, + ఉదంతము = మనోదంతము
,, + కంపము = మనఃకంపము
,, + గర్వము = మనోగర్వము
,, + చింత = మనశ్చింత
,, + జాత = మనోజాత
,, + తాపము = మనస్తాపము
,, + ధైర్యము = మనోధైర్యము
,, + నిశ్చయము = మనోనిశ్చయము
,, + ఫలకము = మనఃఫలకము
,, + భ్రాంతి = మనోభ్రాంతి
,, + మయము = మనోమయము
,, + సంకోచము = మనస్సంకోచము
,, + శాంతి = మనశ్శాంతి
,, + హర్త = మనోహర్త

నానావిధ సంధులు.

రామ + ఛత్రము = రామచ్ఛత్రము
భూజ + ఛదము = భూజచ్ఛదము
వృక్ష + ఛాయ = వృక్షచ్ఛాయ
తరు + ఛేదకుఁడు = తరుచ్ఛేదకుఁడు
క్షుత్ + ఆర్తి = క్షుధార్తి
,, + బాధ = క్షుద్బాధ
వార్ + అధిపుఁడు = వారధిపుఁడు
,, + ఆకరము = వారాకరము

,, + ధి = వార్ధి

,, + నిధి = వార్నిధి

,, + రాశి = వారాశి

దుర్ + క్రియ = దుష్క్రియ

,, + ఫలము = దుష్ఫలము

,, + జాతి = దుర్జాతి

,, + లభ్యము = దుర్లభ్యము

,, + వాంఛ = దుర్వాంఛ

,, + సహనము = దుస్సహనము

,, + శకునము = దుశ్శకునము

నిర్ + హేతువు = నిర్హేతువు

పరా:—పై సర్వహాలంతములకును శేషహల్సంధులు సామాన్యముగా మార్పులుండవు. కించిద్భేదములున్నను గ్రంథావలోకనంబునం దెలియనగు. పరిశిష్టహల్సంధులను గ్రంథబాహుళ్యభీతిచే లిఖింపఁజాలనైతి.

గద్యము:— ఇది శ్రీజ్ఞానవతీప్రముఖ గ్రంథకర్త్రయగు చిల్లరిగె యోగానందకవి విరచితంబగు లక్షణచంద్రిక; సర్వము సంపూర్ణము.
